


నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్
బుధవారం 7 మే 2025 పేజీలు 9


# భూ భారతితో రెవెన్యూ సమస్యలకు పరిష్కారం

★జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



కొందుర్గు, మేజర్‌న్యూస్ ( మే 06): భూ భారతితో రెవెన్యూ సమస్యలు పరిష్కారం అవుతాయిని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం భూభారతి చట్టం 2025 భాగంగా కొందుర్గు మండలం శ్రీరంగాపూర్ , ఉత్తరాస్‌పల్లి గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. జిల్లా కలెక్టర్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సదస్సును పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ సమస్యల పరిష్కారం కోసం ఈ భూ భారతి పైలెట్ ప్రాజెక్ట్ కింద చేపడుతున్న రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మిగతా 2లో

# పూల దారి...

★పూలవనంగా మారిన తాండూరు-సంగారెడ్డి రహదారి




పెద్దేముల్,మేజర్ న్యూస్ ( మే 06):పెద్దేముల్ మండల తాండూరు-సంగారెడ్డి ప్రధాన రహదారి పూల దారిగ మారింది. మిగతా 2లో

## అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



ఆమనగల్లు, మేజర్ న్యూస్( మే 06) : ఇటీవల కురిసిన అకాల వర్షాలతో పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన చేసి, పంట నష్టం అంచనా వేయాలని రైతులు డిమాండ్ చేశారు. ఈదురుగాలులు,వడగల్లులతో కురిసిన భారీ వర్షానికి మండలంలోని పలు గ్రామాలలో రైతులు చేతికొచ్చిన పంటను నష్టపోయారని అన్నారు. మండలంలోని శెట్టిపల్లి గ్రామానికి చెందిన రైతులు కిష్టయ్య, కొమ్ము లక్ష్మయ్యలు తమకున్న రెండున్నర ఎకరాలలో వరి పంటను సాగు చేశారు. కురిసిన వడగండ్ల వానకు తీవ్రంగా నష్టం వాటిల్లిందని తెలిపారు. పంటనష్టం కారణంగా రైతులు చేసిన అప్పులు ఎలా తీర్చాలో పాలుపోని స్థితిలో ఉన్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం పంట దెబ్బతిన్న గ్రామాలలో పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి పంట నష్టాన్ని అంచనా వేయాలని మండలంలోని వివిధ గ్రామాల రైతులు కోరుతున్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అర్హులకే ప్రాధాన్యత

★మేనేజింగ్ డైరెక్టర్, హౌసింగ్ వీపి.గౌతమ్



కొడంగల్, మేజర్ న్యూస్ (మే 06): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లో అర్హులైన వారికే ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని మేనేజింగ్ డైరెక్టర్, హౌసింగ్ వీపి.గౌతమ్ అన్నారు. మంగళవారం అధికారులతో కలిసి కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. కొడంగల్ మున్సిపల్ పరిధిలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో మాడల్ ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించారు. ఇందిరమ్మ కమిటీలతో ప్రతిపాదించిన ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తు దారుల ఇంటి నిర్మాణ పనులను పూర్తి చేయాలన్నారు. అదే విధంగా కొడంగల్ మండలంలోని హుసేన్ పూర్, దుద్యాల మండలంలోని సంగాయి పల్లి గ్రామాల్లో మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను పరిశీలించి సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్బంగా జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్, కడా ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, హౌసింగ్ పీ డీ కృష్ణయ్య, కొడంగల్ తహసీల్దార్ బీ.విజయకుమార్, ఎంపీడీఓ ఉషశ్రీ, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, డిప్యూటీ ఈ ఈ చందర్ నాయక్ తదితరులు ఉన్నారు.

# అర్హులకే లబ్ధి కలిగేలా చర్యలు తీసుకోండి : కలెక్టర్ గౌతం

▶▶ అధికారులతో రాజీవ్ యువ వికాసంపై సమీక్ష ▶▶ ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మే,06):రాజీవ్ యువ వికాసం పథకంపై వచ్చిన దరఖాస్తులను నిష్పాక్షికంగా పరిశీలించాలని కలెక్టర్ గౌతం అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో,జిల్లా సంక్షేమ శాఖ, మున్సిపల్, మండల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ గౌతం మాట్లాడుతూ,.....అర్హులైన ప్రతి యువకుడికి లబ్ధి అందేలా చూడాలని పేర్కొన్నారు. మండలాల వారీగా దరఖాస్తుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. సరైన దరఖాస్తులను బ్యాంకర్ల లాగిన్‌కు పంపించాలని, తగిన డాక్యుమెంట్లు లేని అభ్యర్థులను సంప్రదించి సర్టిఫికెట్లు సేకరించాలని సూచించారు. అర్హత లేని దరఖాస్తులను తాత్కాలికంగా పెండింగ్‌లో ఉంచాలని, రిజెక్ట్ చేయకూడదని స్పష్టం చేశారు.

★సిబిల్ స్కోరు అంశం కీలకం:

సిబిల్ స్కోరు పరిశీలనను తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. అయితే 1, 2 కేటగిరీల దరఖాస్తులకు అది అవసరం లేదని, 3, 4 కేటగిరీలకు మాత్రం తప్పనిసరిగా పరిశీలించాలని చెప్పారు. దరఖాస్తులు తప్పుగా ఇతర మున్సిపాలిటీలకు వెళ్లినట్లయితే సంబంధిత విభాగాలకు వెంటనే మార్చాలని సూచించారు.

★ఇందిరమ్మ ఇండ్లపై సమీక్ష:

ఇందిరమ్మ ఇండ్ల పథకంపై వచ్చిన దరఖాస్తుల పరిశీలన, లబ్ధిదారుల ఎంపికపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఎంపిక ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. లబ్దిదారుల జాబితాను ఏరోజుకారోజు ఆన్‌లైన్ ద్వారా అందించాలని సూచించారు.ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ కాంతమ్మ, డీఆర్‌డీఓ సంబశివరావు, ఎస్సీ సంక్షేమ అధికారి వినోద్ కుమార్, బీసీ సంక్షేమ అధికారి ఝాన్సీరాణి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోసెస్, మైనారిటీ వెల్ఫేర్ అధికారి, హౌసింగ్ ఈడీ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు : తహసీల్దార్ కె. గౌతమ్ కుమార్








మొయినాబాద్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఎవరైనా బరితెగించి ప్రభుత్వ భూముల్లో అక్రమ కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టి పీడీ యాక్ట్ నమోదు చేస్తామని తాసిల్దార్ గౌతమ్ కుమార్ హెచ్చరించారు మంగళవారం మైనా బాద్ మున్సిపాలిటీ పరిధిలో గల చిలుకూరు రెవెన్యూ ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 457 అక్రమ షెడ్డు నిర్మించారు అజీజ్ నగర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 49 కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిని అక్రమంగా సుమారు ఎకరం భూమిని కబ్జా చేసి అందులో గదులు నిర్మించారని సమాచారం తెలుసుకున్న రెవెన్యూ సిబ్బంది మంగళవారం తాసిల్దార్ గౌతం కుమార్ ఆదేశాల మేరకు ఆర్ ఐ రాజేష్ ఆర్ ఐ రోజా రెండు బృందాలుగా విడిపోయి పోలీసులతో కలిసి జెసిబి సాయంతో చిల్కూర్ అజీజ్ నగర్ రెండు గ్రామాల్లోని అక్రమంగా నిర్మించిన షెడ్డును గదులను కూల్చివేశారు చిల్కూర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 457ప్రభుత్వ భూమిలో నుండి అక్రమంగా ప్రవేట్ ఫామ్ హౌస్ కు ఏ అధికారుల ప్రమేయం లేకుండా ఏదేచ్ఛగా రోడ్డు నిర్మించారు ఆ రోడ్డును తొలగించి ప్రభుత్వ భూమిని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు ఈ సందర్భంగా తాసిల్దార్ గౌతం కుమార్ మాట్లాడుతూ రెవెన్యూ అధికారుల కళ్ళు కప్పి ప్రభుత్వ భూములను ఎవరైనా కబ్జా చేసి అక్రమ నిర్మాణాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు గత నెలలో తోల్కట్ట రెవెన్యూ పరిధిలో గల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్155 కొందరు వ్యక్తులు అక్రమ కబ్జా చేసి అందులో బోర్ వేస్తుంటే వారిని కూడా రెవెన్యూ సిబ్బంది అడ్డుకొని ప్రభుత్వ భూమిని రక్షించామని తెలిపారు మండల పరిధిలోని ఏ గ్రామంలోనైనా ప్రభుత్వ భూమిని ఎవరు కబ్జా చేసినా ఆ గ్రామస్తులు రెవెన్యూ సిబ్బందికి సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు అర్ఐ రోజా,రెవిన్యూ సిబ్బంది బాలకృష్ణ, ఎల్లయ్య, భాస్కర్ వాటర్ వర్క్స్ సిబ్బంది రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు కొత్తూర్ మండలానికి మంత్రి శ్రీధర్‌బాబు రాక

▶▶ కొత్తూర్‌లో నాట్కో ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన జడ్‌పిహెచ్‌ఎస్ భవనానికి ప్రారంభోత్సవం ▶▶ ముఖ్య అతిధులుగా హాజరవనున్న మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లు



కొత్తూర్, మేజర్‌న్యూస్ (మే 06): కొత్తూర్ మండల కేంద్రంతో పాటు మున్సిపాలిటి పరిధిలోని తాండాలో బుధవారం నిర్వహించే వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంఖుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర ఐటిశాఖమంత్రి, జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లు హాజరవుతున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు తెలిపారు. ఈ సందర్భంగా కొత్తూర్ మున్సిపాలిటిలో నాట్కో ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించిన జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల భవన ప్రారంభోత్సవంతో పాటు మున్సిపాలిటి పరిధిలోని తాండలో వివిధ అభివృద్ధి పనులకు వారు శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వివరించారు. ఆయా కార్యక్రమాలకు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# పదోన్నతి పొందిన ఏడిఏకు ఘన సన్మానం



ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 06): షాద్‌నగర్ నియోజకవర్గ రైతాంగానికి ఎంతోకాలంగా సేవలందిస్తూ వచ్చిన వ్యవసాయశాఖ ఏడిఏ రాజారత్నం పదోన్నతి పొందడం పట్ల ఆ శాఖ అధికారులు హర్షం వ్యక్తం చేస్తూ ఘనంగా సత్కరించారు. షాద్‌నగర్ ఏడిఏగా పనిచేస్తున్న రాజారత్నం నారాయణపేట జిల్లా అగ్రికల్చర్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ ( ఆత్మ )లో డిప్యూటీ ప్రాజెక్ట్ మేనేజర్‌గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా పదోన్నతి పొంది బదిలీపై వెలుతున్న ఏడిఏ రాజారత్నంను అధికారులు, డీలర్లు శాలువా కప్పి పూలమాలలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నిరంతరం సేవలందిస్తూ నియోజకవర్గంలో మంచి పేరు తెచ్చుకున్న ఏడిఏ రాజారత్నం భవిష్యత్‌లో మరిన్ని పదోన్నతులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహ్మారావు, మహబూబ్‌నగర్ జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్, నియోజకవర్గంలోని పలు మండలాల వ్యవసాయ అధికారులు నిశాంత్‌కుమార్, రాజేందర్ రెడ్డి, గోపాల్, సురేష్‌రెడ్డి, శోభతో పాటు డీలర్‌లు పాల్గొన్నారు.

# నిరుపేదల జీవితాలతో చలగాటమాడడం అధికారులకు తగదు

▶▶ సుద్ధపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మార్కింగ్ ఇచ్చిన అధికారులు.. నేడు ఇండ్ల విస్థీర్ణం ఎక్కువుందంటూ బిల్లులు ఎగవేయజూస్తున్నారు ▶▶ ఉన్న పెంకుటిండ్లు, మట్టిమిద్దెలు కూల్చి అప్పులు చేసి బేస్‌మెంట్లు నిర్మించుకున్నాక బిల్లులు రావంటే ఆ పేద కుటుంబాలు ఏం కావాలి : బిఆర్ఎస్ గ్రామాధ్యక్షులు కొప్పుల శివకుమార్‌గౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ ( మే 06): ఇండ్లులేని నిరుపేదలందరికి ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు మంజూరుచేస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు చెపుతుండగా మాడ్గుల మండలంలో పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన సుద్ధపల్లి గ్రామంలో ఇండ్లులేని నిరుపేదల జీవితాలతో సంబంధితశాఖల అధికారులు చలగాటమాడుతున్నారని బిఆర్ఎస్ సుద్ధపల్లి గ్రామాధ్యక్షులు కొప్పుల శివకుమార్‌గౌడ్, మాజీ ఎంపిటిసి గ్యార వెంకటయ్యలు ఆరోపించారు. ఇందిరమ్మ పథకం ద్వారా ఇండ్లు మంజూరుచేస్తున్నట్లు ప్రకటించడంతో సుద్ధపల్లి గ్రామంలో నిరుపేదలు తమకున్న పెంకుటిండ్లు, మట్టిమిద్దెలు, రేకుల పైకప్పు ఇండ్లు కూల్చివేసుకొని వేల రూపాయల అప్పులు తెచ్చి సంబంధిత అధికారులే మార్కింగ్ ఇచ్చిన తర్వాతే బేస్‌మెంట్లు నిర్మించుకోవడం జరిగిందని, అయితే నేడు ఆయా నిర్మాణాల విస్థీర్ణం ఎక్కువుందని, వీటికి ప్రభుత్వం ద్వారా బిల్లులు రావని పేదలను ఆందోళనకు గురిచేస్తున్నట్లు శివకుమార్‌గౌడ్, వెంకటయ్యలు మండిపడ్డారు. ఈ మేరకు గ్రామస్థులతో కలిసి మంళవారం వారు మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కింద సుద్ధపల్లి ఎంపికైనందుకు గ్రామస్థులంతా ఆనందం వ్యక్తం చేశారని, ఇండ్లులేని నిరుపేదలందరు సొంతింటి నిర్మాణానికి వేల రూపాయలు అప్పులు తెచ్చి ఉన్న ఇండ్లను కూల్చి బేస్‌మెంట్లు పూర్తిచేశాక అధికారులు పేదలను ఆందోళనకు గురిచేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, ఎంపిలు ప్రత్యేక చొరవచూపి సుద్ధపల్లి గ్రామ నిరుపేదలకు బిల్లులు అందించేలా చూడాలని బిఆర్ఎస్ సుద్ధపల్లి గ్రామాధ్యక్షులు కొప్పుల శివకుమార్‌గౌడ్, మాజీ ఎంపిటిసి గ్యార వెంకటయ్యలు కోరారు.

# పూల దారి ...

**మొదటిపేజీ తరువాయి...** మండల కేంద్రంలో పెద్దేముల్ నుండి తాండూరు వెళ్లె పైపు సుమారు కిలో మీటర్ల దూరం రహదారి ఇరు వైపుల పూలు అల్లుకున్నాయి.సంగారెడ్డి, జహిరాబాద్, మోమిన్‌పేట, వికారాబాద్ , కోటపల్లి, బంట్వారం, నాగులపల్లి వెళ్లె ప్రయాణికులు పూల దారిని చూసి ఆనంద పడుతున్నారు.ప్రధాన రహదారి అంత ఎరుపు, పసుపు పూల రంగు మారుతుంది. ఎండలకు నీడ ఇవ్వడమే గాకుండా పూల దారి ఎంతో ఆనందం ఇస్తుంది. వివిధ గ్రామాలకు వెళ్లె ప్రయాణికులు పూల దారిని చూసి ఫోటోలు తీసుకుంటున్నారు.ప్రతి ఏటా మే, జూన్ నెలల్లో మంకెన చెట్లు పూల దారిగ మారుతున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం గతంలో హరితహరం పథకం ద్వార గతంలో మొక్కలను నాటారు.ఆ మొక్కలు నేడు నందన వనంగా కనబడుతున్నాయి.సుమారు గత ఆరు ఏళ్ల నుండి రహదారి పూల దారిగ మారుతుందని వివిధ గ్రామాల ప్రజలు అంటున్నారు.

# మైసమ్మ ఆలయాభివృద్ధికి బండోనిగూడ మాజీ సర్పంచ్ విరాళం

★అమ్మవారికి పూజలు నిర్వహించి రూ. 30వేల 333ల విరాళం అందజేసిన మాజీ సర్పంచ్ జెట్ట కుమార్ దంపతులు




నందిగామ, మేజర్‌న్యూస్ (మే 06): నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో నిర్మితమవుతున్న మైసమ్మ దేవాలయ అభివృద్ధికి మండల పరిధిలోని బండోనిగూడ మాజీ సర్పంచ్ జెట్ట కుమార్ 30వేల 333రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం సతిమణితో కలిసి ఆయన అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ నిర్వాహకులకు విరాళం నగదును అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కుమార్ మాట్లాడుతూ దైవ కార్యక్రమాలకు, ఆలయాల అభివృద్ధికి ఎల్లవేళలా సహకారం అందిస్తానని తెలిపారు. నర్సప్పగూడ మైసమ్మ ఆలయాభివృద్ధికి తనవంతుగా తోడ్పాటునందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బీరప్ప ఆలయ నిర్మాణానికి రూ. లక్ష విరాళం



శంకర్పల్లి మేజర్ న్యూస్ (మే 6) బీరప్ప ఆలయ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని శంకరపల్లి మండలం కురుమ సంఘం అధ్యక్షుడు బండమీద వెంకటయ్య అన్నారు. మంగళవారం రోజున కొండకల్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న బీరప్ప ఆలయానికి, ఆలయ కమిటీ సభ్యులకు ఆలయ నిర్మాణం కోసం రూ. లక్ష విరాళం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతితో రెవెన్యూ సమస్యలకు పరిష్కారం

**మొదటిపేజీ తరువాయి...** రైతులకు సంబంధించిన ఏవైనా పత్రాలు ఉంటే లిఖితపూర్వకంగా దరఖాస్తు అందజేయాలని తెలిపారు. అధికారులు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తారని తెలిపారు. రెవెన్యూ సదస్సులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో సరిత, తహసీల్దార్‌లు రమేష్ కుమార్, జగదీశ్వర్, ఎంపీడీవో లక్ష్మి అనురాధ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ సాజిక్, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఎండి జాంహగీర్, పురుషోత్తం రెడ్డి, మల్లేష్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కొలతలతో సంబంధం లేకుండా వేతనం ఇవ్వాలి

▶▶ ఎల్లమ్మతండాలో ఉపాధి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ▶▶ పని ప్రదేశంలో కూలీలకు మౌళిక వసతులు కల్పించాలి ▶▶ ఈ నెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడికి కూలీలంతా తరలిరావాలి ▶▶ సీపీఎం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య





మంచాల, మేజర్ న్యూస్ (మే 06) : ఉపాధిహామీలో పనిచేస్తున్న కూలీలందరికి కొలతలతో సంబంధం లేకుండా వేతనం ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని ఎల్లమ్మతండా గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో ఉపాధిహామీ పని చేస్తున్న ప్రదేశానికి వెళ్లి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాన్‌వెస్లీ మాట్లాడుతూ.. ఉపాధి హామీ కూలీలను కొలతలతో పని చేయించడం కూలీల శ్రమను దోచుకోవడమేనని అని అన్నారు. ఉపాధిహామీ చట్టాన్ని ఎత్తివేసేందుకు బిజేపీ ప్రభుత్వం అనేక కుట్రలు పన్నుతుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి బడ్జెట్లో కోత విధిస్తూ పథకాన్ని లేకుండా చేసేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తుందన్నారు. ఎర్రటి ఎండలో పనిచేస్తున్న కూలీలకు మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు , త్రాగు నీరు, నీడ కోసం టెంట్ ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబానికి 200 రోజులు పని కల్పించాలని, రోజూ కూలీ పెరిగిన ధరలకు అనుగుణంగా రూ. 600 ఇవ్వాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్‌ల వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య మాట్లాడుతూ.. ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. కావునా మండలంలోని ఉపాధిహామీ పనిచేస్తున్న కూలీలందరూ భారీగా తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోడ సామెల్, ఇ నర్సింహ, డి జగదీష్, మండల కార్యదర్శి రావుల జంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కె జగన్, జిల్లా అధ్యక్షులు పి అంజయ్య, జిల్లా కమిటీ సభ్యులు కె శ్రీనివాస్ రెడ్డి, శ్యామ్ సుందర్, పి జగన్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మార బుగ్గరాములు, పోచమోని కృష్ణ, మండల కమిటీ సభ్యులు ఆవుల యాదయ్య, పల్లాటి జగన్, బోయపల్లి సుధాకర్ గౌడ్, ఎల్లమ్మ తండా గ్రామశాఖ కార్యదర్శి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు

★ ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే శంకర్



కొందుర్గు, మేజర్‌న్యూస్ (మే 06): గ్రామ ప్రజలు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించడం కోసం ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో కలిసి పనిచేయడం చాలా ఉత్తమమని కలెక్టర్ నారాయణరెడ్డి, ఎమ్మెల్యే శంకర్‌లు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని శ్రీరంగాపూర్ గ్రామ పంచాయతీ నిర్వహించిన రెవెన్యూ సదస్సులో పాల్గొన్నారు. వారికి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ సయ్యద్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు.కలెక్టర్ మొదటి సారి మా గ్రామానికి రావడం అదృష్టంగా భావిస్తున్నామని త్రాగునీరు అందించడంకోసం ఎమ్మెల్యే శంకరయ్య,సయ్యద్ సాధిక్,భీమిడి అశోక్‌రెడ్డిల కృషి అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి,ఎండి జాంహగీర్, పురుషోత్తం రెడ్డి, మల్లేష్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా బ్యాడ్మింటన్ పోటీలు...



మణికొండ మేజర్ న్యూస్ (మే 06)ః తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆద్వర్యంలో మంగళవారం పిజెఆర్ జిహెచ్ఎంసి ఇండోర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి ఒపెన్ యు 13, యు 15 టోర్నమెంట్‌లో మణికొండ మున్సిపల్‌మ్యాచ్ పాయింట్‌కి చెందిన బ్యాడ్మింటన్ ప్లేయర్ తమ సత్తా చూపించారు. ఈ టోర్నమెంట్లో దాదాపు 400మంది పైగా పాల్గొనగా నాగిరెడ్డి సాహి తీ శ్రీ, శౌర్య తేజ జోడి యు 15 మిక్సిడ్ డబుల్ విభాగంలో గోల్డ్ మెడల్ గెలుపోందారు. ఫైనల్స్‌లో సిద్దార్థసాయి, దివ్య జోడి మీద 15బై11, 15బై9తో గెలుపోందారు. అలాగే నాగిరెడ్డి సాహితి శ్రీ యు 15గర్ల్స్ సింగల్స్ సింగల్స్ ఫైనల్‌లో శృతి చేతిలో 15బై13, 15బై12తో పోరాడి ఓడిపోయి సిల్వర్ మెడల్‌తో, అలాగే యు 13 బాయ్స్ డబుల్స్ ఫైనల్స్‌లో మ్యాచ్ పాయింట్ క్రీడాకారులు జునుగు అభిషేక్ మరియు ఆది రుత్విక్ జోడి దీపక్‌నాయుడు మరియు చరణ్‌తేజ్ ఆకుల జోడి మీద 15బై07, 15బై13 వరుసగా గోల్డ్ మెడల్ గెలుచుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ వారికి సన్మానించి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ బ్యాడ్మింటన్ డబుల్స్ ప్లేయర్ సుమిత్‌రెడ్డి, హెడ్ కోచ్ వేణు ముప్పాల, కోచ్‌లు జెబిఎస్ విద్యాధర్, బివిఎస్‌కె. లింగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆశీస్సులు యావత్ ప్రజల అండతో సబితమ్మ కు గ్రీన్ క్లియర్

▶▶ న్యాయవ్యవస్థపై నమ్మకం ఉంది...సబితా ఇంద్రారెడ్డి ▶▶ సబితమ్మ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించిన మీర్ పేట్ బీఆర్ఎస్ నేతలు



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 06): తుల్జా భవాని అమ్మవారి ఆశీస్సులు యావత్ ప్రజల అండతో పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి 12 సంవత్సరాల నిరీక్షణ తర్వాత సిబిఐ కోర్టులో సానుకూలమైన తీర్పుకు దారితీసిందిని మీర్ పేట్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఓబులాపురం గనుల కేసులో సీబీఐ కోర్టు సబితా ఇంద్రారెడ్డి ని నిర్దోషిగా తేల్చిన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి, స్వీట్లు పంచుతూ అభిమానాన్ని వ్యక్తం చేశారు. అధ్యక్షుడు కామేష్ రెడ్డి మాట్లాడుతూ... తుల్జా భవాని అమ్మవారి ఆశీస్సులు నియోజకవర్గ యావత్తు ప్రజల అండదండలతో న్యాయవ్యవస్థపై మాకు పూర్తి నమ్మకం ఉంది సబితమ్మ ఆదేశం మేరకు కామేష్ రెడ్డి తెలిపారు. ఆ నమ్మకమే 12 సంవత్సరాల నిరీక్షణ తర్వాత మంగళవారం కోర్టులో ఈ సానుకూలమైన తీర్పుకు దారితీసింది. చీమకైనా హాని చేయని మనస్తత్వం కలిగిన సబితా ఇంద్రారెడ్డి కి మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి శ్రీను నాయక్, దీప్లాల్ చౌహాన్, సిద్దాల బీరప్ప, అనిల్ కుమార్ యాదవ్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాజ్ కుమార్, సునీత బాలరాజ్, విజయలక్ష్మి, సుర్వలత, మదారి రమేష్, గోపి యాదవ్, లక్ష్మణ్, సిద్దాల అంజయ్య, వెంకట్ రెడ్డి, సహదేవ్, అవినాష్ మాచర్ల, శేఖర్ గౌడ్, రజాక్, జగాల్ రెడ్డి, వెంకటేష్, రామకృష్ణ, యాదగిరి, నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ సాంబశివ పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

★సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 06):కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ అన్నారు.ఆశావర్కల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్త సమ్మెనోటీసును మంగళవారం డాక్టర్ రాధికకు అందించారు. ఈ నెల 20 నుండి జరిగే దేశవ్యాప్త సార్వత్రిక నోటీసులు అందించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.... కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపుతో భాగంగా కేంద్రంలో నరేంద్ర మోడి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేకత విధానాలను ఎండగడుతూ... సమ్మె నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సమ్మెలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆశావర్కర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు సరస్వతి, లక్ష్మీదేవి,భాగ్యలక్ష్మి, కవిత,అఫ్రోజ్, ముంతాజ్, అండాలు,రజిత, రేణుక, సురేఖ, జయసుధ, చంద్రకళ, మాధవి,కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వానాకాలం పంటల సాగుకు రైతులు సిద్ధం కావాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (మే 6) ః వానాకాలం పంటల సాగుకు రైతులు సిద్ధం కావాలని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.అల్తాస్ జనయ్యా, నోడల్ అధికారి, డీఎస్‌ఏ డా.వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలో చన్‌వెల్లి గ్రామంలో రైతు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... రైతులకు అధునాతన వ్యవసాయంపై అవగాహన కల్పించి చైతన్యవంతులను చేయడంతో పంటసాగులో మంచి దిగుబడి సాధిస్తారన్నారు. శాస్త్రవేత్తల సలహాలు, సూచనల మేరకు రసాయానిక ఎరువులను, పురుగుల మందులను తగ్గించి పంటలు సాగు చేయడంతో రైతులకు ఎంతో లాభదాయకమన్నారు. రైతులు ఎరువుల దుకాణాల్లో కొనుగోలు చేసిన విత్తనాలకు ఖచ్చితంగా రశీదు తీసుకోవాలని, పంట పూర్తయ్యే వరకు భద్రపర్చుకోవాలని సూచించారు. సాగునీటిని ఆదా చేసి భవిష్యత్‌తరాలకు అందించడం మనందరి బాధ్యత అన్నారు. పంట మార్పిడిని పాటించి సుస్థిర ఆదాయాన్ని పొందాలని సూచించారు. చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈకార్యక్రమంలో సహజ వనరుల విభాగం డైరెక్టర్ డా.కె.పి వాణి, అసిస్టెంట్ ప్రొపెసర్ రజిని, మండల వ్యవసాయ అధికారి శంకర్‌లాల్, ఏఈవో రమ్య, పీహెచ్‌డీ విద్యార్థులు కె.భువన,సాధియా, మాజీ వైస్ ఎంపీపీ శివానందం, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# పాకిస్థాన్ బంగ్లాదేశీయులను భారతదేశం నుండి బహిష్కరించాలి

## ◆ బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాసులు



**చౌడాపూర్,మేజర్ న్యూస్( మే 06):** భారతదేశంలో అక్రమంగా చొరబడి నివసిస్తున్నటువంటి పాకిస్థాన్ ఉగ్రవాదులును, బంగ్లాదేశీయులును భారతదేశంను విడిచి వెళ్లేలా చర్యలు తీసుకోవాలని తెలంగాణ భారతీయ జనతా పార్టీ మరియు కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం చౌడాపూర్ మండల తహసిల్దార్ ప్రభులు కు చౌడాపూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ ఆధ్వర్యంలో చౌడాపూర్ మండల బిజెపి పార్టీ నాయకులు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ.. కాశ్మీర్ లోని పహల్గామ్ ప్రాంతంలో పాకిస్తాన్ ఉగ్రవాదులు చొరబడి క్రూరమైన దాడికి పాల్పడి 26 మంది అమాయక పౌరుల ప్రాణాలు బలిగొన్న విషయం అందరికీ తెలిసిందే అంటూ అటువంటి ఉగ్రవాద శక్తుల్ని లేకుండా ఏరి పాడేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పెట్టుకొని పాకిస్తాన్ ఉగ్రవాదులు భారతదేశం నుండి బహిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటుందని అందుకు మోడీజీ తీసుకున్న సంకల్ప నిర్ణయానికి అందరం కట్టుబడి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు బందయ్యా,వికారాబాద్ జిల్లా సీనియర్ నాయకులు మల్లికార్జున్,పురుషోత్తం,చౌడాపూర్ మండల బిజెపి పార్టీ నాయకులు రాజశేఖర్,వెంకటేష్,మాసయ్యా,మల్లేష్,బాల్ రాజ్,హనుమంత్,తరుణ్, పాల్గొనడం జరిగింది.

# రసాయనిక ఎరువులతో భూ సారం తగ్గుతుంది

## ◆ రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో అవగాహన



మాట్లాడుతున్న శాస్త్రవేత్త టి.లక్ష్మణ్

**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 6):** రిరసాయనిక ఎరువులతో భూ సారం తగ్గుతుందని ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త టి. లక్ష్మణ్ తెలిపారు. వ్యవసాయ పరిశోధన కేంద్రం తాండూర్, ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని మంగళవారం కొడంగల్ మండలంలోని పర్సాపూర్ రైతు వేదికలో నిర్వహించారు. రైతులకు ఆయన అవగాహన కల్పించారు. వరి వంటతో పాటు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలన్నారు. రైతులు భూమి బలంగా ఉండాలంటే సేంద్రీయ ఎరువులను ఎక్కువగా వాడాలన్నారు. యూరియా వాడకం తగ్గించడంతో సాగు ఖర్చు తగ్గుతుందని వివరించారు. అనంతరం తాండూర్ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త టి.రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పంటల సాగులో రసాయనిక ఎరువులను అధిక మోతాదులో వాడటంతో నేల ఆరోగ్యం దెబ్బతింటుందన్నారు. రైతులు పిచికారి చేసే పురుగు మందుల ప్రభావంతో రైతులకు మేలు చేసే వానపాములు, మిత్ర పురుగులు లాంటివి చనిపోతాయని తెలిపారు. పీఏసీఎస్ చైర్మన్ కటకం శివకుమార్ గుప్త మాట్లాడుతూ... రైతులు రసాయనిక ఎరువుల వాడాకాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువులను వాడాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు ఎరువులను వాడాలని తెలిపారు. అధిక మోతాదులో రసాయనిక ఎరువుల వాడకంతో పర్యావరణం దెబ్బతింటుందన్నారు. కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్ మాట్లాడుతూ సాగునీటిని ఆదా చేసి భవిష్యత్తు తరాలకు అందించాలన్నారు. నీటి వనరులను విచ్చలవిడిగా ఉపయోగిస్తే భవిష్యత్తు తరాలకు నీటి ఎద్దడి తప్పదన్నారు. పంటకు ఎంత నీరు అవసరమో అంతే అందించాలని, బిందు సేద్యం లాంటి పద్ధతులు పాటించాలన్నారు. వ్యవసాయ శాఖ కొడంగల్ ఏ డి ఏ శంకర్ రాథోడ్ మాట్లాడుతూ విత్తనాలు, ఎరువుల కొనుగోలు సమయంలో రైతులు తప్పనిసరిగా రశీదులు తీసుకోవాలన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారిణి తులసి మాట్లాడుతూ పంట మార్పిడి తప్పనిసరిగా చేయాలన్నారు. పంట మార్పిడితో భూ సారం పెరగడంతో పాటు పురుగులు, తెగుళ్ల జీవిత చక్రాలను విచ్ఛిన్నం చేసేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆసిఫ్ ఖాన్, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



అవగాహన సదస్సులో పాల్గొన్న రైతులు

# చెక్ బౌన్స్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక లోక్ అదాలత్

## కొడంగల్ మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి బీ.శ్రీరామ్



**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 6):** చెక్ బౌన్స్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు కొడంగల్ మున్సిఫ్ కోర్టు న్యాయమూర్తి బీ.శ్రీరామ్ తెలిపారు. మంగళవారం న్యాయమూర్తి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆదేశాల మేరకు జూన్ 9 నుంచి 14 వరకు ప్రత్యేక లోక్ అదాలత్ లు నిర్వహించనున్నట్లు తెలిపారు. కొడంగల్ మున్సిఫ్ కోర్టు పరిధిలో గతంలో నమోదైన చెక్ బౌన్స్ కేసులను లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవాలన్నారు. ఇరు వర్గాల అంగీకారం మేరకు కేసులను పరిష్కరించనున్నట్లు తెలిపారు. బ్యాంకు లకు సంభందించిన చెక్ బౌన్స్ కేసుల్లో కూడా రాజీ చేసుకునే అవకాశం ఉందన్నారు. రాష్ట్రం లో మొదటి సారిగా చెక్ బౌన్స్ కేసులను పరిష్కరించేందుకు ప్రత్యేక లోక్ అదాలత్ లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# భూ భారతిలో ప్రజల భాగస్వామ్యం అవసరం: ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి

## 215 దరఖాస్తులు స్వీకరణ నేడు కీసర, చీర్యాలలో సదస్సులు



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మే,06):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి చట్టం-2025 అమలులో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో రెవెన్యూ సదస్సులు కొనసాగుతున్నాయి. మంగళవారం కీసర మండలంలోని తిమ్మాయిపల్లి, యద్గార్పల్లి (ఈస్ట్, వెస్ట్) రెవెన్యూ పరిధుల్లో జరిగిన సదస్సుల్లో కీసర రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు. రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి, వారి భూసంబంధిత సమస్యలు తెలుసుకున్నారు. చట్ట ఉద్దేశాలు వివరించి, సందేహాలు నివృత్తి చేశారు. ఈ సందర్భంగా అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆర్డీవో, ధరణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను గుర్తించి, పరిష్కార చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించారు. హెల్ప్ డెస్క్ సిబ్బంది రైతులకు సహకరించాలని సూచించారు. అధికారుల సమాచారం ప్రకారం, యద్గార్పల్లి ఈస్ట్‌లో 96, వెస్ట్‌లో 84, తిమ్మాయిపల్లిలో 34 దరఖాస్తులు స్వీకరించగా, మొత్తం 215 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. సదస్సు ఏర్పాట్లు, ప్రజల ఫిర్యాదుల స్వీకరణ తీరును ఆర్డీవో ఉపేందర్ రెడ్డి పరిశీలించి, తగు సూచనలు చేశారు.

**నేడు కీసర, చీర్యాలలో సదస్సులు:**
బుధవారం కీసర మండల కేంద్రంలోని కీసర గ్రామం మరియు చీర్యాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ భూసంబంధిత సమస్యలను వినతుల రూపంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఆర్డీవో ఉపేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. అధికారుల సమక్షంలో వేగవంతమైన పరిష్కారం పొందేందుకు ఈ సదస్సులు మద్దతుగా ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సదస్సుల్లో లా ఆఫీసర్ చంద్రావతీ,ఎంఆర్ఓ అశోక్ కుమార్, రెవెన్యూశాఖ సిబ్బంది, రైతులు, స్థానిక ప్రజలు.



# రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలి

## యూత్ కాంగ్రెస్ జాతీయ కో-ఆర్డినేటర్ యం.కృష్ణంరాజు

**కొడంగల్, మేజర్ న్యూస్ (మే 6):** రోడ్డు విస్తరణ పనులకు సహకరించాలని యూత్ కాంగ్రెస్ జాతీయ కో-ఆర్డినేటర్ యం.కృష్ణంరాజు అన్నారు. రోడ్డు విస్తరణలో భాగంగా కొడంగల్ మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్ కాలనీలో ఇళ్లు కోల్పోతున్న వారితో మంగళవారం ఆయన కోరారు. సీఎం రేవంత్ రెడ్డి చొరవతో కొడంగల్ లో చేపట్టే రోడ్డు విస్తరణకు సహకరించాలన్నారు. ఇళ్లు కోల్పోతున్న వారు ఎలాంటి అపోహలకు గురి కావొద్దని, ప్రభుత్వం న్యాయం చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బి.కృష్ణంరాజు, భాస్కర్, వెంకటేష్, కాలనీ వాసులు ఉన్నారు.



# నర్కూడ జడ్.పి.హెచ్.ఎస్ 1999- 2000 టెన్త్ బ్యాచ్



- పూర్వ విద్యార్థుల ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనం
- ఆనందోత్సవాల మధ్య సమ్మేళనోత్సవం
- ఉపాధ్యాయులకు సన్మానం మెమోంటోల బహుకరణ

శంషాబాద్, మేజర్ న్యూస్ (మే 06) : పదో తరగతి వరకు కలిసి చదువుకున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు 25 వసంతాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. శంషాబాద్ మండల పరిధిలోని నర్కూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1999-2000 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం బ్యూటీ గ్రీన్ లోని మై థ్రిల్ ఫామ్ హౌస్ లో మంగళవారం విజయవంతంగా జరిగింది. పూర్వ విద్యార్థులు కలుసుకుని గత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ప్రస్తుత పరిస్థితులను గురించి పరస్పరం అడిగి తెలుసుకున్నారు. 25 సంవత్సరాల క్రితం విద్య నేర్పించిన నాటి హెచ్ఎం పద్మ, ఉపాధ్యాయులు పుష్పలీల, ఉమామహేశ్వరి, బల్లెపు కుమార్, బి. దేవేందర్, పి. చంద్రశేఖర్, బి .ఈశ్వరయ్య లను ఘనంగా సన్మానించి మెమొంటోలు అందజేసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎమ్ పద్మ మాట్లాడుతూ నాడున్న కఠిన పరిస్థితుల్లో చక్కగా చదువుకొని ఉన్నత స్థితి ఎదిగిన నాటి విద్యార్థులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నామని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య ఉన్న అనుబంధాన్ని వర్ణించడం సాధ్యం కాదని అన్నారు. భవిష్యత్తులో తమ పిల్లలు ఉన్నత విద్యావంతులుగా ప్రయోజకులుగా మారేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉపాధ్యాయులు పుష్పలీల, ఉమామహేశ్వరి మాట్లాడుతూ జీవితంలో కుటుంబం కంటే విలువైంది స్నేహమన్నారు. స్నేహాన్ని వదులుకోకుండా ఒకరికి ఒకరు సహకరించుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. ఉపాధ్యాయులు చూపిన మార్గం గొప్పది ఉపాధ్యాయులను సన్మానించిన నాటి పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఎంత ఎదిగిన ఉపాధ్యాయులను మించిన మార్గదర్శకులు ఎవరూ లేరన్నారు. అందుకే నాటి బాల్య జీవితాన్ని గత అనుభవాలను గుర్తు చేసుకోవడం కోసం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినామని తెలిపారు. ఉపాధ్యాయులు చూపిన మార్గం కంటే గొప్పది మరేది లేదని అన్నారు. ఒకరికొకరం సహకరించుకొని భవిష్యత్తులో ముందుకు వెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వాహకులు సునిగంటి సి ద్దులు, కాసుల వెంకటేష్ గౌడ్ ఎం. వెంకటేష్, కూరగాయల కృష్ణ, ఎన్. జె. శ్రీనివాస్, ఎన్.ఎస్ రాజు, ఎన్. రమేష్, కంమృద్దిన్, ఎం . సంజీవ, ఎం. మహేష్, ఆర్. శ్రీశైలం, కె . వెంకటేష్ యాదవ్, హలీమా తదితరులు పాల్గొన్నారు.

# మామిడిపల్లి ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేయోద్దు

- 20 ఎకరాల ప్రభుత్వ స్థలం గ్రామానికి కేటాయించాలి
- రైతులకు, పేదలకు కనీసం 60 గజాల స్థలం, ఇంటికో ఉద్యోగం కల్పించాలి
- రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపిన గ్రామస్తులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 06):మామిడిపల్లి గ్రామంలోని ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేయొద్దని, భూములు కోల్పోయిన రైతులకు, గ్రామంలో నివసిస్తున్న పేద ప్రజలకు న్యాయం చేకూర్చాలని మామిడిపల్లి మాజీ కౌన్సిలర్ ఈరంకి వేణు కుమార్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు పేరమోని నరేష్ యాదవ్ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామం 99/1 సర్వే నెంబర్ లో హౌసింగ్ బోర్డ్ అధికారులు చేపట్టిన ప్రహరీ నిర్మాణాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ, మంగళవారం అంబేద్కర్ విగ్రహం వద్ద మామిడిపల్లి గ్రామస్తులు నిరసన దీక్ష చేపట్టారు. గ్రామస్తులు చేపట్టిన నిరసనకు వారు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. మామిడిపల్లి గ్రామంలో అతి పెద్ద ప్రభుత్వ స్థలం సర్వేనెంబర్ 99/1 అని, అందులో మొత్తం 2,183 ఎకరాలు ఉండేదని, గతంలో మామిడిపల్లి రైతులు శంషాబాద్ ఎయిర్పోర్ట్ నిర్మాణం కోసం వందల ఎకరాల భూములు ఇచ్చారని, వాటికి సంబంధించి ప్రభుత్వం చాలామంది రైతులకు నష్టపరిహారం కూడా ఇవ్వలేదన్నారు. రైతుల నుంచి సేకరించిన కొంత భూమిని టీజీఐఐసీకి కేటాయించారని, అందులో కంపెనీలు ఏర్పాటు చేసి గ్రామస్తులకు ఉపాధి కల్పిస్తామని చెప్పి, కంపెనీలే ఏర్పాటు చేయకుండా వదిలేశారన్నారు. సర్వేనెంబర్ 99/1 ప్రభుత్వ భూమిలో మల్లన్న స్వామి, కొండ మైసమ్మ, రామాలయం, కాటమయ్య స్వామి, ఎల్లమ్మ దేవాలయాలు ఉన్నాయని, వాటితో పాటు అంబేద్కర్ విగ్రహం, ధోబిఘాట్, క్రీడా మైదానం, స్మశాన వాటిక ఉందన్నారు. భూమిలో దేవాలయాలు, గ్రామానికి సంబంధించి క్రీడ మైదానాలు, స్మశాన వాటికలు ఏర్పాటు చేసుకుంటే, ఆ భూమిని కూడా కొన్ని కార్పొరేట్ సంస్థలు ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నాయని ఆవేదన తెలిపారు. ఆ భూమిలోకి వెళ్లకుండా హౌసింగ్ బోర్డ్ అధికారులు ప్రహరీ నిర్మించేందుకు చదును చేసి ప్రహరీ నిర్మించే ప్రయత్నం చేస్తున్నారని, ప్రహరీ నిర్మిస్తే భక్తులు ఆలయాలకు కూడా వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. భూములను త్యాగం చేసిన రైతులతో పాటు గ్రామంలోని నిరుపేదలకు అన్యాయం జరుగుతుందని తెలిపారు. అంబేద్కర్ విగ్రహం నుంచి రంగనాయకుల స్వామి ఆలయం వెలుపల వరకు ప్రహరీ నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని, మామిడిపల్లి గ్రామ అవసరాలకు కనీసం 20 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని, రాజకీయాలతో సంబంధం లేకుండా ప్రభుత్వం ఈ విషయంపై స్పందించి మామిడిపల్లి గ్రామానికి న్యాయం చేయాలని కోరారు.ప్రస్తుతం ఉన్న భూమిలో రైతులతో పాటు, గ్రామంలో ఉన్న పేదలకు 60 గజాల ఇంటి స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇళ్ళను నిర్మించాలని, అలాగే ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం గ్రామస్తులు చేపట్టిన దీక్షకు మాజీ కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ యాదవ్ కూడా మద్దతు తెలిపారు. ఈ దీక్షలో గ్రామస్తులు నందీశ్వర్, గుర్జని గణేష్ గౌడ్, అర్జున్, పురుషోత్తం, రాజు, లక్ష్మీపతి, నరసింహ, జగన్, శ్రీకాంత్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# బీసి సేన మహిళా విభాగం కమిటీ ఎంపిక



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 06): ఫరూఖ్‌నగర్ మండలంలోని మహల్ ఎలికట్ట గ్రామంలో మంగళవారం బీసి సేన మహిళా విబాగం మండల అధ్యక్షురాలు జలజ ఆద్వర్యంలో గ్రామ బీసినేన మహిళా కమిటీని ఎన్నుకున్నారు. మహల్ ఎలికట్ట గ్రామ మహిళా కమిటీ అద్యక్షురాళ్లుగా పిట్టల మంజుల, పెరుమాళ్ల సువర్ణ, రేణుక, మండల మహిళా కార్యదర్శిగా గుళ్ళె సరస్వతిని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసి మహిళలు గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు ఐక్యతగా ఉండి తమ హక్కులను కాపాడుకోవాలని కోరారు.

# ధన్వి మల్టి స్పెషాలిటీ క్లినిక్ ప్రారంభం...





మణికొండ మేజర్ న్యూస్ (మే 06)ః మణికొండ మున్సిపల్‌లోని అల్కాపూర్ టౌన్షిప్ రోడ్ నెంబర్ 25లో శ్రీనివాస్‌రెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటుచేసిన ధన్వి మల్టి స్పెషాలిటీ క్లీనిక్‌ని ముఖ్యఅతిధిగా ఎంపి. కొండా విశ్వేశర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ బిజెపి పార్టీ ఎమ్మెల్యే కంటెస్టెంట్ తొకల శ్రీనివాస్‌రెడ్డి, యాంకర్ శివారెడ్డి, మార్కెట్ కమిటి డైరెక్టర్ బాల్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ చిలుకూరి బీరప్ప, డి. రాజేశ్, పాకనాటి సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ వందన నగేష్, మున్సిపల్ కో అప్షన్ సభ్యులు మాజీ జై.లక్ష్మీ, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సిహెచ్ ఇందిరా, నీలెస్ దొబె కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి రాజీవ్ యువ వికాస్ పథకం అందుతుంది

★ మండలంలో 2109 ధరఖాస్తులు ఎంపీడీవో సరిత



కందుకూరు, మేర్‌న్యూస్ (మే 06): రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతి యువకుల కోసం ప్రతిష్టాత్మకంగా చేట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతుందని ఎంపీడీవో సరిత తెలిపారు. మంగళవారం ఎంపీడీవో సమావేశం మందిరంలో సరిత అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ... బ్యాంకుల వారిగా వచ్చిన టార్గెట్లు ప్రకారం ప్రతి ధరఖాస్తు దారుని సిబిల్ స్కోర్ చూసుకుని అర్హత గలవారి జాబితా వారం రోజుల్లో మండల పరిషత్ కార్యాలయానికి అందించాలని సూచించారు. మండలంలో బీసీ కార్పొరేషన్ ద్వారా 1064, ఏబీసీ 40,ఎంబీసీ కోర్పోరేషన్ 7,ఎస్సీ కార్పొరేషన్ 671,ఎస్టీ కార్పొరేషన్ 220, మైనార్టీ కార్పొరేషన్105, క్రిష్టియన్ మైనార్టీ 2 మొత్తం 2109 ధరఖాస్తులు వచ్చి ఎంపీడీవో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీవో గీత, ఏపీయం కవిత, బ్యాంక్ మేనేజర్లు, ఎస్పీ,ఎస్టీ, బీసీ మైనార్టీ కార్పొరేషన్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్దిదారులను గుర్తించండి

## ఎంపిడివో రవిచంద్రకుమార్ రెడ్డి



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మే 06): రాజీవ్‌యువవికాసం పథకం కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్దిదారులను గుర్తించాలని కేశంపేట ఎంపిడివో రవిచంద్రకుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం కేశంపేట మండల పరిషత్ కార్యాలయంలో రాజీవ్‌యువవికాసం లబ్దిదారుల మండల స్థాయి ఎంపిక కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో రాజీవ్ యువవికాసం పథకం కోసం మొత్తం 1673 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిశీలించడం జరిగిందన్నారు. రాజీవ్‌యువ వికాసం పథకానికి కావలసిన నియమ నిబంధనల గురించి కమిటీలో చర్చించారు. ఈ సమావేశంలో కేశంపేట ఎస్బిఐ బ్యాంకు మేనేజర్, వేములనర్వ కెనరాబ్యాంకు మేనేజర్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కొత్తపేట మేనేజర్, కెనరాబ్యాంకు కేశంపేట, నిర్దవెల్లి మేనేజర్‌లతో పాటుగా ఎస్సీ, బీసి, మైనారిటీ కార్పోరేషన్‌కు సంబందించిన అధికారులు, ఎంపివో కృష్ణయ్య, సెక్షన్ అధికారి జయప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల గోస



- పనుల వద్ద కానరాని నీరు ... గూడు
- ఫిర్యాదులు చేసిన పట్టించుకోని అధికారులు
- పది రోజుల క్రితం పనుల వద్ద గుండె పోటుతో రైతు మృతి

**పెద్దేముల్, మేజర్ న్యూస్ (మే 05):**

మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామి (యస్ఆర్ఎస్ఈజీఎస్) పనుల వద్ద కులీలకు గూడు వీరు కల్పించాలని ప్రభుత్వం ఆదేశాలున్న మండలంలో ఎక్కడ కనబడటం లేదు. దీంతో మండుటెండల్లో కూలీలు గుబ్కెడు వీటి కోసం లబోదిబో మంటున్నారు. ఈ విషయాన్ని సంబంధిత అధికారులకు పిర్యాదులు చేసిన లాభం లేదన్న ఆ రో ప న లు వినబడుతున్నాయి. గత పదిహేను రోజుల క్రితం వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల దుర్గాపూర్ వద్ద రైతు అమృతయ్య (55) ఉపాధి పనులు చేస్తుండగా గుండె పోటుతో అక్కడి అక్కడే మృతి చెందిన విషయం అందరికి తెలసిందే. కాని అధికారుల్లో మార్పు రావడం లేదు. కూలీలు పనులు చేసే ప్రాంతాల వద్ద సమయానికి నీరు అందక, గూడు లేక కులీలు నానా ఇబ్బందులు పడుతున్నారు. గుడ్కెడు వీటి కోసం అల్లాడుతున్నారు. గూడు లేక చెట్ల కింత కంప పోదల్లో కాలం గడుపుతున్నారు. రోజు రోజుకు ఎండలు ముదరడంతో కులీలు ఇ బ్బ ం ద ు ల ు పడుతున్నారు. దీంతో కులీలు ఇండ్ల నుండి వీరు తీసుకెళ్లి కాలం గడుపుతున్నారు. ఉపాధి పనుల వద్ద గ్రామ పంచాయతి అధికారులు పని ప్రదేశాలల్లో నీటి వసతులు కల్పించాలని ఆదేశాలున్న

| |
|---|
| మండలంలో మొత్తం కూలీలు: 18092 |
| జాబ్ కార్డులు : 9658 |
| ప్రస్తుతం పని చేస్తున్న కులీలు: 8,000 |
| గ్రామ పంచాయతీలు : 38 |





ఎక్కడ కల్పించడం లేదన్న ఆరోప న లు విన బడుతున్నాయి. సుమారు 2013 సంవత్సరంలో అప్పట్లో ప్రభుత్వం కులీలకు గూడు కోసం టెంటులు కూడ మంజురు చేసింది. మళ్లీ ప్రభుత్వం కులీల గూడు కోసం ఏలాంటి వసతులు కల్పించక పోవడంతో కులీలు చెట్ల కింద కుర్చోని కాలం గడుపుతున్నామని అంటున్నారు. మండల ఉపాధి హామి అధికారులు మాత్రం పిర్యాదులు చేసిన ఏలాంటి లాభం లేదన్న ఆరోపనలు వినబడుతున్నాయి. దానితో పాటు కులీ రేట్లు కూడ పడటం లేదని అంటున్నారు. రోజుకు రూ.300లకు పైగా కులీలు రావలసి ఉండగా రూ.270 రుపాయలు దాటడం లేదని కులీలు చెబుతున్నారు. అంతే గాకుండా చేసిన పనులకు కూడ కులీ డబ్బులు సక్రమంగా రావడం లేదని, ఓ సమయంలో మూడు నెలలకు ఓ సారి వస్తున్నాయని పలు గ్రామాల కులీలు అంటున్నారు. అంతేగాకుండా పని ప్రదేశాలల్లో కులీలకు ఏలాంటి వసతులు కల్పిస్తున్నారు... వారు ఎప్పుడు వస్తున్నారు ... ఎప్పుడు పోతున్నారో చుసేవారు లేరన్న ఆరోపనలు వినబడుతున్నాయి. గ్రామాలల్లో పని చేస్తున్న కొంత మంది ఫీల్డ్ అసిస్టెంటులు, టెక్నికల్ అసిస్టెంటులు కూడ సక్రమంగా విదులకు రావడం లేదని తెలస్తుంది. ఇప్పటికైన ఉన్నతాధికారులు స్పందించి పని ప్రదేశాలల్లో తాగునీటితో పాటు గూడు కల్పించేల చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ఉపాది కులీలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## గూడు - నీరు కల్పించాలి..



ఉపాధి పనుల వద్ద ప్రభుత్వం తాగునీరుతో పాటు గూడు కల్పించాలి. గతంలో టెంటులు కులీల కోసం వేసేది. తాగునీటి వసతులు కూడ కల్పించేది. ప్రస్తుతం నీరు లేక నానా ఇబ్బందులు పడుతున్నాం. దిన దిన ఎండలు ముదరడంతో పనులు చేయాలన్నా పని ప్రదేశాల వద్ద వసతులు కల్పించాలి. ఈ విషయాన్ని మండల అధికారులకు పలు మార్లు ఏర్పాటు చేశాం. ఇప్పటి కైన ఉన్నతాధికారులు స్పందించి ఉపాధి పనులు పనిచేస్తున్న పని ప్రదేశాలల్లో గూడు నీటి వసతులు వెంటనే కల్పించాలి.

**బెస్త వెంటకయ్య ఉపాధి కూలీ పెద్దేముల్**

## కూలి డబ్బులు సకాలంలో చెల్లించాలి



ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు ప్రభుత్వం వెంటనే కులీ డబ్బులు చెల్లించాలి. మూడు నెలలకు ఓ సారి డబ్బులు వస్తే కులీలకు పూట గడవటం కష్టంగా ఉంది. మార్కెట్లో ఎవరు నిత్యవసర వస్తువులు డబ్బులు ఇవ్వనిది ఇవ్వడం లేదు. దానికి తోడు వ్యవసాయ పనులు కూడ లేవు. ఈ విషయాన్ని చెప్పుకోలేక కులీలు నానా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో 15 రోజులకు ఓ సారి కులీ డబ్బులు వచ్చేది. ప్రభుత్వం నెలల్లో రెండు సార్లు కులీ డబ్బులు వచ్చేల కృషి చేయాలి.

**పెంటప్ప రైతు పెద్దేముల్**

## జిపిల ద్వారా ప్రొవైడ్ చేయాలి...



ఉపాధి పనులు చేసే ప్రదేశాలల్లో ఆయా గ్రామాల పంచాయతి అధికారులు తాగునీటి వసతులు కల్పించాలి. వారే ప్రొవైడ్ చేయాలి. వారి కాఖాల్లో చేసిన కూలీ డబ్బులు వేస్తాం. ప్రభుత్వం డబ్బులు జమచేస్తుంది. మండలంలోని కొన్ని గ్రామాలల్లో తాగునీటితో పాటు గూడు వసతులు కల్పిస్తున్నాం. కానుగు, మేతుకు పోరుకలతో గుడిసెలు వేసి కులీలకు గూడు కల్పిస్తున్నాం. గతంలో ప్రభుత్వం టెంటులు పంపిణి చేసిన విషయం వాస్తవం, అప్పటి నుండి మళ్లీ టెంటులు పంపిణి చేయలేదు. ఈ విషయాన్ని కూడ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళుతాం. **నర్సిములు ఉపాధి పీ.ఓ పెద్దేముల్ మండలం**

# కీసర, మూడు చింతలపల్లి, ధమ్మాయిగూడలకు బీజేపీ కొత్త అధ్యక్షుల నియామకం

## పార్టీ బలోపేతానికి బాధ్యతలు:మేడ్చల్ రూరల్ బీజేపీ అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్

**షామిర్ పేట,మేజర్ న్యూస్ (మే,6):**

మేడ్చల్ మల్కాజిగిరి రూరల్ జిల్లాలో భారతీయ జనతా పార్టీ కీలక నియామకాలు చేసింది. స్థానిక శాఖల బలోపేతం లక్ష్యంగా కీసర, మూడు చింతలపల్లి మండలాలతో పాటు ధమ్మాయిగూడ మున్సిపాలిటీకీ కొత్త పార్టీ అధ్యక్షులను నియమించింది. ఈ మేరకు బీజేపీ రూరల్ జిల్లా అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్ మంగళవారం ఓ ప్రకటన లో పేర్కొన్నారు. కీసర మండల బీజేపీ అధ్యక్షుడిగా కోలా బాలరాజు యాదవ్, మూడు చింతలపల్లి మండల అధ్యక్షుడిగా తపట్ల నరేందర్ గౌడ్, ధమ్మాయిగూడ మున్సిపాలిటీ అధ్యక్షుడిగా తోట నరేశ్ పటేల్‌ను పార్టీ నియమించింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు బుద్ది శ్రీనివాస్ మాట్లాడుతూ %-% "గ్రామస్థాయిలో పార్టీ పటిష్టతను పెంచేందుకు నిబద్ధతతో పనిచేసే నాయకులను ఎంపిక చేశాం. కార్యకర్తల సమన్వయం, ప్రజల సమస్యలపై స్పందన వంటి అంశాల్లో నూతన అధ్యక్షులు చొరవ చూపాలని ఆశిస్తున్నాం," అని తెలిపారు.



కీసర మండల బీజేపీ అధ్యక్షుడుగా కోలా బాల్ రాజు యాదవ్



దమ్మాయి గూడ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడుగా.. తోట నరేష్ పటేల్



మూడు చింతల పల్లి బీజేపీ అధ్యక్షుడుగా.. తపట్ల నరేందర్ గౌడ్

## సేంద్రియ ఎరువుల వాడకంపై రైతులకు

# అవగాహన కల్పించాలి



**శంషాబాద్, మేజర్ న్యూస్ (మే 06) :** నాకాలం కోసం రాష్ట్ర రైతాంగాన్ని అనదాతలకు అవగాహన కల్పించి సన్నద్ధం చేయడంలో భాగాంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మరియు తెలంగాణ వ్యవసాయ శాఖ సంయుక్తంగా ఆద్వర్యంలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు " కార్యక్రమాన్ని మే 5 నుండి జూన్, 13 వరలు" నిర్వహిస్తున్నాయి. దీంట్లో భాగంగా దలంగళవారం నాడు హమీదుల్లా నగర్ రామ రైతు వేదిక లో నిర్వహించిన కార్యక్రమంలో నీల ఆరోగ్య అయజమాన్య సంస్థ ప్రధాన శాస్త్ర వేత్త డాఎ కే.పవన్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ రైతులకు వాతావరణ ఆధారిత సలహాలు, భూసార వర్షకాల ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం, వేసవి దుక్కులు, సేంద్రీయ ఎరువులు వాడకం, పచ్చి రొట్టె ఎరువులు, జీవన ఎరువుల వాడకం, పంట మార్పిడి, నూతన వంగడాలు, విత్తన శుద్ధి, కలుపు, నీటి మరియం, ఎరువులు మరియు చీడపీడల యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మరో సూక్ష్మ పోషకాల విభాగానికి చెందిన శాస్త్రవేత్త డా కే. రాజమణి రైతులకు తక్కువ యూరియ పాడకం, రసాయానాల వాడకం, సాను నీటి వద్ధతులు, చెట్ల పెంపకం తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. తరువాత కార్యక్రమంలో మాట్లాడిన చిన్న గోల్కొండ పీఏసీఎస్ చైర్మన్ బొమ్మ దవనాకర్ గౌడ్ మాట్లాడుతూ... సొసైటీ ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలను అందిస్తామని తెలియజేశారు. కార్యగణ మంలో పాల్గోన్న మండల వ్యవసాయ అధికారిని శ్వేత, ఏఈఓఎస్, ఏఈఓజి రాఘవేంద్ర, రైతు రిజిస్ట్రీ "హమీదుల్లా నగర్, గ్రామనికి చెందిన చెందిన బాల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, బిక్షపతి, ధన్ పాల్ రెడ్డి, వినయ్, పరశు రామ్, చంద్రయ్య, పాండు, అంజయ్య, సాయిలు, సురేందర్ లతో పాటు వ్యవసాయి విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ కు చెందిన పరిశోధక విద్యార్థులు వి. వర్షిత, జి. మనస్వినిలు తదితరులు పాల్గొన్నారు.



## రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని

# సద్వినియోగం చేసుకోవాలి

### ◆మోకిలా పిఎసిఎస్ చైర్మన్ గోపాల్

**శంకర్ పల్లి, మేజర్ న్యూస్ (మే06):** రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని మోకిల పిఎసిఎస్ చైర్మన్ ఎ. గోపాల్ అన్నారు. సోమవారం మోకిలలోని పల్లె ప్రకృతి వనం పక్కన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం వరి ధాన్యానికి ఇచ్చే మద్దతు ధరకు కలుపుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూపాయలు 500 మద్దతు ధర ఇస్తుందని అన్నారు.రైతులు దళారుల చేతుల్లో మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యమైన ధాన్యాన్ని విక్రయించి, మంచి ధరను పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్లు రవి, వెంకటేశం, చాంద్ పాషా, జిలాని బేగం, రాములు, నాణ్య, దేవేందర్, వెంకట్ రెడ్డి, రాజు, వెంకటమ్మ, శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి, నాయకులు రాములు, నర్సింలు, సత్యం, అనిల్, వెంకటయ్య, లింగం, అబ్దుల్లా మరియు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పాకిస్తాన్ పౌరులను దేశం నుంచి పంపియండి....

### బిజెపి నేతలు



**పెద్దేముల్, మేజర్ న్యూస్ (మే 06):** కాశ్మీర్ పేహల్గాం లో జరిగిన ఉగ్రవాదుల మారణ కాండ తర్వాత కేంద్ర ప్రభుత్వం తీసుకున్న సంచలనాత్మక నిర్ణయం పాకిస్థాన్ పౌరులు వెంటనే ఈ దేశం విడిచి వెళ్లాలని కఠిన నిర్ణయం తీసుకున్నప్పటికీ దేశ వ్యాప్తంగా ఇంకా కొన్ని చోట్ల పాక్ జాతీయులు నక్కి ఉన్నారని వారందరినీ గుర్తించి వెంటనే వారిని తిరిగి వారి దేశానికి పంపాలని పెద్దేముల్ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు మండల అధ్యక్షుడి అధ్యక్షతన నిరసన వ్యక్తం చేసారు. అనంతరం స్థానిక ఎమ్మార్వో కి వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సారా శంకర్ జీ మండల నాయకులు రాంరెడ్డి, అశోక్, అంజి, మరియు కార్యకర్తలు నర్శిములు, రాజు, పరిపూర్ణం, జగ్గు, మహమూద్, శివకుమార్, హన్మంతు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా జాబితాను రూపొందించాలి....

### ◆గృహ నిర్మాణ సంస్థ ఎండి వి. పి. గౌతమ్




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 06):** అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యేలా జాబితాలను రూపొందించాలని గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వి.పీ.గౌతం అధికారులను ఆదేశించారు.మంగళవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, ధ్రువీకరణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తో కలిసి ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడిఓ, ధ్రువీకరణ గెజిటెడ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ గౌతం అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు అర్హులైన పేదలకు చెందాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కమిటీ ద్వారా వచ్చిన జాబితాలను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించి కుటుంబాల స్థితిగతులను పరిశీలించి పారదర్శకంగా జాబితాలను రూపొందించాలని ఆయన అధికారులకు సూచించారు.దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలకు ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇళ్లను ఎంపిక ప్రక్రియను చేపట్టాలని




ఆయన అధికారులకు సూచించారు. జాబితాల ధ్రువీకరణ ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సుధీర్, హౌసింగ్ పి డి క్రిష్ణయ్య, డీఆర్డిఓ శ్రీనివాస్, డీఎస్ హెచ్ఓ సత్తార్, హౌసింగ్ డిఇ, ఎఇ లు పాల్గొన్నారు.

## బైకును డీకొన్న రెడీమిక్స్ మిల్లర్, ఒకరి మృతి

**శంషాబాద్, మేజర్ న్యూస్ (మే 06) :** శంషాబాద్ మండల పరిధిలోని నర్కూడ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల వద్ద రెడీ మిక్సీ మిల్లర్ వాహనం, బైకును డీకొన్న సంఘ టనలో ఒకరు మృతి చెందారు. మృతుడు మొయి నాబాద్ మండలం నాగిరెడ్డిగూడ గ్రామానికి చెందిన గంగపాక అర్జున్ (45) తండ్రి అనంతయ్య గా గుర్తించారు. ప్రమాదం జరిగిన చోటే గంగపాక అర్జున్ మృతి చెందారు, మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు, పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# బాలాపూర్లో అక్రమంగా నివాసం ఉంటున్న రోహింగ్యాల స్థావరాలను పరిశీలించిన... అందెల





బాలాపూర్ మేజర్ న్యూస్( మే 06): రోహింగ్యాలను కాంగ్రెస్ పార్టీ భారత రాష్ట్ర సమితి పార్టీ పెంచి పోషిస్తున్నాయని భారతీయ జనతా పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందేల శ్రీరాములు యాదవ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ మండలంలో అక్రమంగా నివాసం ఉంటున్న రోహింగ్యాల స్థావరాల వద్దకు మంగళవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి శ్రీరాములు సందర్శించారు. భారతీయ జనతా పార్టీ అందెల తో పాటు నాయకులు బస్తీలో పర్యటించి వారికి ఉన్న శరణార్థి గుర్తింపు కార్డులను పరిశీలించి రోహింగ్యాల వద్ద ప్రభుత్వ అధికార ఆధార్కార్లు ఓటర్ గుర్తింపు కార్డులు రేషన్కార్లు డ్రైవింగ్ లైసెన్సులు మొబైల్ ఫోన్లు సిమ్ కార్లు వాహనాలు కలిగి ఉండడం బయటపడ్డాయి పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ... రోహింగ్యాల వారిని ప్రశ్నించగా వారి నుండి ఎలాంటి సమాధానం రాకపోవడం కాగా వారు తాము 20వేల మందికి పైగా ఉన్నామని అందరి వద్ద కూడా ఇలాంటి ధ్రువీకరణ పత్రాలు ఉన్నాయని సమాధానం ఇచ్చారన్నారు. ఈ నేపథ్యంలో శ్రీరాములు బాలాపూర్ పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్లి బయట నుంచి నిరసన తెలిపారు. ప్రభుత్వం పోలీసు శాఖ వైఫల్యం వల్లనే రోహింగ్యాలకు గుర్తింపు కార్డులు వస్తున్నాయని అక్రమంగా వాహనాలు పొందుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు యుద్ధ సమయంలో వీరంతా పాకిస్తాన్ కి సపోర్ట్ చేస్తే మన రక్షణ విషయంలో భరోసా లేనట్లే అని పాత బస్తీలో చేసే ఊరేగింపులో వీరంతా స్థానిక ముస్లిం గుంపులతో కలిసి పాలస్తీనా జెండాలు రోహింగ్యాల జెండాలు ఎగరవేస్తున్నారని మన్నారు. రోహింగ్యాల పేరుతో ఫుట్బాల్ కూడా ఆడుతున్నట్లు సమాచారం ఉందని అన్నారు. పహల్గామా దాడి అనంతరం పాకిస్తాన్ నుంచి కాకుండా వీరు నుంచి అంతర్గత శత్రువుల నుంచి కూడా మనకు ముప్పు ఉందని తెలిపారు. మన దేశం ధర్మ సత్రం కాదని మన ప్రాణాలు తీయాలనుకునే ఇలాంటి రాక్షసులకు భాగ్యనగరం అడ్డాగా మారడం విచారకరమని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వీరిని పంపించే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఒక్కొక్క ఇంట్లో 30 నుండి 40 మందికి పైగా నివాసం ఉంటున్నారని తెలిపారు. రోహింగ్యాలు ఉంటున్న అన్ని స్థావరాలకు అక్రమంగా కరెంటు కనెక్షన్ తీసుకోవడం నల్లా కనెక్షన్ తీసుకోవడం ఏంటి అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు..? అక్రమంగా ఉంటున్న బాంగ్లాదేశ్ నుంచి పంపి వేయాలని అందుకు హిందూ బంధువులంతా పార్టీలకు అతీతంగా కేంద్ర ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు వివిధ మోర్చాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 51 సర్వేనెంబర్ లే అవుట్‌ను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ యోగేష్



శంకర్పల్లి మేజర్ న్యూస్ (మే 6)శంకరపల్లి మున్సిపల్ పరిధిలోని సింగాపురం వార్డులో గల 51 సర్వేనెంబర్ లోని లేఅవుట్ ను శంకరపల్లి మున్సిపల్ కమిషనర్ యోగేష్ పరిశీలించారు. ఇటీవల 51 సర్వే నెంబర్లోని లేఔట్ లోని ప్లాట్ల యజమానులు తమ లేవట్కు అనుసంధానమైన 52 సర్వే నెంబర్ లోని మెయిన్ రోడ్డు నుండి గల 30 ఫీట్ల రోడ్డు ఆక్రమించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ప్లాట్ల యజమానుల ఫిర్యాదు మేరకు స్పందించిన మున్సిపల్ కమిషనర్ యోగేష్ మంగళవారం రోజున 51 సర్వే నెంబర్లోని లేఅవుట్ ను పరిశీలించారు. లేఅవుట్కు అనుసంధానమైన రోడ్డు అన్యక్రాంతమైందని ప్లాట్ల యజమానులు కమిషనర్ కు తెలిపారు. కమిషనర్ యోగేష్ మాట్లాడుతూ దీనికి సంబంధించిన లే అవుట్లను వెంటనే తమకు అందజేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. 30 ఫీట్ల రోడ్డు ఒకవేళ కబ్జా అయితే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# బార్ అసోసియేషన్ అధ్యక్షుడు యాదిలాల్‌కు ఘనసన్మానం



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే06) . ఆమనగల్లు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన అండే కార్ యాదిలాల్ కు మంగళవారం కోర్టు ఆవరణలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. కల్వకుర్తి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు యాది లాల్ ను పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తానని కల్వకుర్తి, ఆమనగల్లు కోర్టుల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని యాది లాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు జమీల్ అహ్మద్, కృష్ణయ్య, మల్లేష్ యాదవ్, మల్లేష్, వెంకట్ రెడ్డి, ఆంజనేయులు, జంగయ్య, రానీపాల్, లక్ష్మీనారాయణ, వెంకటేష్, శ్రీకాంత్, రమణ, నాగరాజు, నరేష్ , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా యువజన కాంగ్రెస్ నాయకుడు హీరాసింగ్ జన్మదిన వేడుకలు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (మే 06 ): కడ్తాల్ మండలం మైసిగండి గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు హీరా సింగ్ జన్మదిన వేడుకలు ఆమనగల్లుపట్టణ కేంద్రంలోని మార్కెట్ యార్డు ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి పలువురు కాంగ్రెస్ నాయకులు.ఆయనను శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నరసింహ, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్లు కడ్తాల్ మండల పార్టీ అధ్యక్షుడు జగన్, బిచ్య నాయక్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాళ్ల రవీందర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, రాష్ట్ర కార్యదర్శి ఫరీద్, దుడ్డు కృష్ణ యాదవ్ తదితరులున్నారు.

# విగ్రహ ప్రతిష్టాపనకు 50 వేల విరాళం




బాలాపూర్ మేజర్ న్యూస్( మే 06):మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండలం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెల్ గూడ చందన చెరువుపై ఠాణు నాయక్ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి జిల్లెల్ గూడ వాసి సిల్వర్ డ్రాప్స్ పాఠశాల యాజమాన్యం జాటోత్ రాథోడ్ 50 వేల రూపాయల విరాళం అందజేశారు. వారికి బంజారా సంఘం తరపున ఠాణు నాయక్ అసోసియేషన్ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆ సంఘం వారు తెలిపారు.

# 28వ డివిజన్ ఎస్.అర్జున్ బలగంతో సబితమ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు

★సబితా ఇంద్రారెడ్డి జన్మదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సూర్ణ గంటి అర్జున్



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 06):మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ మహేశ్వరం ఎమ్మెల్యే మాజీ మంత్రి పెట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో 28వ డివిజన్ బలగంతో పాల్గొన్నారు. ఈ వేడుకలు ఎస్.వై.ఆర్ గార్డెన్స్‌లో ఘనంగా జరగగా, అర్జున్ సబితమ్మతో కలిసి కేక్ కట్ చేయించి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి అందరితో సౌహార్దంగా మమేకమై, అభినందనలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో 28వ డివిజన్‌కు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# 20న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

**మంచాల మండల సిఐటియు కన్వీనర్ పోచమోని కృష్ణ**



మంచాల, మేజర్ న్యూస్,( మే 06 ) : ఈ నెల 20 న జరగనున్న దేశ వ్యాప్త సమ్మెలో ఆశ వర్కర్లు పాల్గొని విజయవంతం మంచాల మండల సిఐటియు కన్వీనర్ పోచమోని కృష్ణ అన్నారు. మంగళవారం మంచాల,ఆరుట్ల పి హెచ్ సి లలో సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ పోచమోని కృష్ణ మాట్లాడుతూ ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మికుల చట్టాలను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడు తీసుకొస్తుందని అన్నారు. కార్మికులు కర్షకులు ఉద్యమాలు చేసి ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకుంటే

ఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం దానికి విరుద్ధంగా చట్టాలు తీసుకొచ్చి కార్మికునికి 12 గంటలు యజమానులకు అనుకూలంగా చట్టాలను తీసుకొస్తున్నారని అన్నారు. కనీస వేతనం 26000 ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పిస్తే పాలక ప్రభుత్వాలు దానిని అమలు చేయడం లేదని విమర్శించారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20 వ తేదీన దేశవ్యాప్తంగా సమ్మె ప్రకటించడం జరిగిందన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న కార్మికులందరూ ఏకమై సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశ యూనియన్ నాయకులు అమృత, కవిత, రజిత, నవనీత, సంతోష, అలివేలు, అమృత, జ్యోతి, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.